క్లుప్తంగా

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

నందికొట్కూరు రూరల్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని సూచించారు. శనివారం మండలంలో బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని విజడమ్ పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళలకు న్యాయ సేవలపై ఆమె అవగాహన కలిగించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎస్‌ఐ ఓబులేసు, సర్పంచ్ మరియమ్మ, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ–క్రాప్‌పై అవగాహన

ఆత్మకూరు: పట్టణంలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆత్మకూరు రైతు భరోసా కేంద్రం చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా తెలిపారు. స్థానిక అర్బన్ రైతు భరోసా కేంద్రంలో శనివారం ఈ–క్రాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ–క్రాప్ నమోదు చేసుకోని వారు ఈ నెల 30వ తేదీ లోగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ–క్రాప్ నమోదు చేసుకున్న రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కౌలు రైతు సంఘం అధ్యక్షుడు అస్రఫ్‌అలీ,లలితమ్మ, రవిగౌడ్, శివశంకర్ పాల్గొన్నారు.

కొమరంభీం 83వ వర్ధంతి



కొమరంభీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీశైలంప్రాజెక్ట్: గిరిజన హక్కుల సాధన సమర యోధుడు కొమరం భీం 83వ వర్ధంతిని శ్రీశైలం ప్రాజెక్ట్‌లో శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎంఎల్ ప్రజా పందా అధికార ప్రతినిధి వై.ఆశీర్వాదం మాట్లాడుతూ ఆదివాసి గిరిజన హక్కుల సాధన కోసం కొమరం భీం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఐఎఫ్‌టీయూ పీవైఎల్, కొమరం భీం ఆదివాసి చెంచుగిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఎ.బెనహర్, వై శ్రీను, పి.మల్లికార్జున, ఎస్‌కె వలి, వెంకటేష్, వెంకటేశ్వర్లు,కొండమయ్య పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా: ప్రభుత్వం రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్లు, పీయూసీ పైపులు అందజేస్తుందని..రైతులు దరఖాస్తు చేసుకోవాలని తాటిపాడు ఆర్బీకే అగ్రికల్చర్ అసిస్టెంట్ అబ్దుల్ సలీం బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బోర్లు, బావులు, ఆయిల్ ఇంజిన్ల ద్వారా పొలానికి సాగు నీటిని పారించుకొనే రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదు ఎకరాల్లోపు పొలం ఉన్న రైతులకు 90 శాతం రాయితీ, ఐదు ఎకరాలకు పైబడి పొలం ఉన్న రైతులకు 70 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలను అందజేస్తుందని చెప్పారు. పరికరాలు అవసరమైన రైతులు తాటిపాడు రైతుభరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

విజయవంతం చేయాలి

వెలుగోడు: నవంబర్ 15వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వి.యేసురత్నం పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులాలు, మతాల మధ్యచిచ్చుపెడుతోందని ఆరోపించారు. రైతు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఎం సీనియర్ నాయకుడు యాదాటి నాగేంద్రుడు,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సీఐటీయూ మండల అధ్యక్షులు వి.నాగమోహన్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

కొత్తపల్లి: గ్రామాల్లో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలిగాలని ఎస్‌ఐ హుసేన్ బాషా సూచించారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌనెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలకు, అల్లర్లకు, గొడవలకు పోకుండా కలసిమెలసి ఉండాలన్నారు. తెలంగాణ ఎన్నికల సందర్భంగా రౌడీషీట్ ఉన్న వారిని పిలిపించి అసాంఘిక చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు బైండోవర్ కేసులు నమోదు చేశామని చెప్పారు.

అమరవీరుల సేవలు మరువలేనివి

నందికొట్కూరు: విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివని సీఐలు విజయభాస్కర్, ప్రకాష్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీసు అమరవీరులకు సీఐలు, ఎస్‌ఐ ఎన్వీ రమణ, సిబ్బంది నివాళులర్పించారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు పెరుగుతున్న ఆదరణ

- తరలివస్తున్న ప్రజలు
- నెహ్రూనగర్‌లో 830 మందికి వైద్య సేవలు





నెహ్రూ నగర్‌లో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం, మాట్లాడుతున్న జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి

పగిడ్యాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. శనివారం మండలంలోని నెహ్రూనగర్ సచివాలయం–1 పరిధిలో నిర్వహించిన సురక్ష వైద్య శిబిరంలో 830 మంది రోగులకు డాక్టర్లు వైద్యసేవలందించారు. వీరిలో 28 మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతి, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఎంఈఓ సుభాన్, డాక్టర్లు మోహన్, కృష్ణమూర్తి, అనిల్‌కుమార్, శ్వేత, సర్పంచ్ రాజేశ్వరి, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

మిడుతూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామీణులకు మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగలూటి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ ఉషారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ జీఎస్ఎస్ రెడ్డి, డాక్టర్ శివకుమార్ గౌడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, రేణుకాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సర్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: నల్లమల అడవులను ఆనుకుని ఉన్న మారుమూల గ్రామం సిద్దాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ జి.మోహన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిబిరానికి బైర్లూటి,సంజీవనగర్ తండా,సిద్దాపురం గ్రామాలకు చెందిన చెంచులు తరలి వచ్చారు. 500 కు పైబడి ఓపీ నమోదైంది. సర్పంచ్‌లు గురవమ్మ, నాగుల్ నాయక్,వెంకటరమణ,ఎంపీటీసీ లక్ష్మీబాయి, వైద్యాధికారులు డాక్టర్ ఏఎస్ రాయుడు,డాక్టర్ పవన్,డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ లక్ష్మీ ,డాక్టర్ ప్రసన్న బాయి,డాక్టర్ కవిత ,డాక్టర్ బెన్ గురియన్ ,పీఎస్ ప్రభాకర్‌నాయకుడు, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



బీపీ చెక్ చేయించుకుంటున్న బైర్లూటి సర్పంచ్ గురవమ్మ

రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి

జూపాడుబంగ్లా: ఖరీఫ్‌లో పంటలు సాగుచేసి వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయిన రైతులు గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల్లో ఎదుగుదల లోపించి గిడసబారటంతో పాటు దిగుబడి గణనీయంగా తగ్గిందన్నారు. వర్షాధారం కింద సాగుచేసిన పంటలు పూర్తిగా పంటనష్టం వాటిల్లిందని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతులు పంటకు సంబంధించిన వివరాలను ఆర్బీకేల్లో తెలియజేసి సిబ్బందికి పొలం చూపించి పేర్లు, సాగుచేసిన పంటల వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నందికొట్కూరు: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు భాస్కర్ కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో 25 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్నామని వాపోయారు.

మత్స్యకార సంఘం నాయకుడి ఎన్నిక

శ్రీశైలంప్రాజెక్ట్: కృష్ణవేణి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడిగా కొండబాబును శనివారం ఎన్నుకున్నారు. ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి డి.పాపన్న ఆధ్వర్యంలో లింగాలగట్టు గ్రామంలో సహకార సంఘం ఎన్నిక జరిగింది. సంఘం సభ్యులు కొండబాబును అధ్యక్షుడిగా ఎన్నుకోగా..కార్యవర్గ సభ్యులుగా నల్లబోతుల శ్రీను, సీహెచ్ మల్లికార్జున, దూడ విజయ్‌కుమార్, చెల్లూరు బంగారు చిట్టి , లక్ష్మీ శెట్టి చిన్న వీరయ్య,కోడ నూకరాజు, నల్లబోతుల చెన్న కేశవులు, వెంకట నాసరయ్యలను ఎన్నుకున్నారు. టు టౌన్ ఎస్‌ఐ గంగయ్య యాదవ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అభినందించారు.



కొండబాబును అభినందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

పథకాలను ప్రజలకు వివరించండి



మాట్లాడుతున్న పుల్యాల నాగిరెడ్డి



మాట్లాడుతున్న తువ్వా శివరామకృష్ణారెడ్డి

పగిడ్యాల: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కన్వీనర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్‌లు, గ్రామ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీపీలకు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, సింగిల్‌విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, పార్టీ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగశేనారెడ్డి, సర్పంచ్‌లు పెరుమాళ్ల శేషన్న, కాటం రాధమ్మ, పెద్ద ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, భూషిరెడ్డి, బొబ్బిటి బాబురెడ్డి పాల్గొన్నారు.

మిడుతూరు: నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ ప్రాంగణంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు నాగతులసి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకునేందుకు అలుపెరగకుండా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి సూచించారు. శనివారం పట్టణంలోని జై కిసాన్ పార్కులో నియోజకవర్గంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జేసీఎస్ కన్వీనర్, మండల జేసీఎస్ కన్వీనర్లు ఓంకార్‌రెడ్డి, జబ్బార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్. సచివాలయ కన్వీనర్లతో కలిసి జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్లు హామీద్, చాంద్ బాషా, నాయకులు విజ్జి, శ్రీకాంత్, ఉస్మాన్‌బేగ్, సులోచనమ్మ పాల్గొన్నారు.

ప్రైవేటు పరం చేయడం తగదు

జూపాడుబంగ్లా: ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడం తగదని సీపీఎం జిల్లా నాయకుడు కర్ణ తెలిపారు. శనివారం మండలంలోని పారుమంచాల గ్రామంలో సీపీఎం బస్సుయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటంతో ప్రజలపై మోయలేని ఆర్థికభారం మోపారని మండిపడ్డారు. ఈ నెల 31న నందికొట్కూరులో బస్సుయాత్ర కార్యక్రమం నిర్వహిస్తామని విజయవంతం చేయాలని కోరారు.

పట్టణ సుందరీకరణకు చర్యలు

ఆత్మకూరు: పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డులను అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరవనంలా రూపుదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఇటీవల మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులకు రూ.12 లక్షలు అందజేస్తామన్నారు. డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద ప్రజలు వ్యాయామం చేసేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు ఇందుకు దాదాపు రూ.6,65,840 ఖర్చు చేయనున్నామని పేర్కొన్నారు. పారిశుధ్య పనుల్లో భాగంగా ట్రాక్టర్లు, ట్రాలీల మరమ్మతులకు రూ.22 లక్షలు ఖర్చు చేస్తామని, అవసరమైతే కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేస్తామన్నారు. ఎస్పీజీపాలెం నుంచి చాకలిపేట వీధిలో మరుగుదొడ్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు సభ్యులు పట్టణంలో కుక్కలు, పందులు అధికమయ్యాయని, వీటి వల్ల పట్టణంలోని పలువురు గాయాల పాలయ్యారని ఈ నెలలో 30 మందికి పైగా కుక్కకాటుకు గురయ్యారని సభ దృష్టికి తెచ్చారు. పలు వీధుల్లో పందులు సంచరించడం వలన డెంగీ, మలేరిలాలాంటి విషజ్వరాలు అధికమయ్యాయని వాటిని అరికట్టాలని కోరారు. కమిషనర్ శ్రీనివాసరావు స్పందిస్తూ కుక్కలు, పందుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్

ఆరోగ్యశ్రీ యాప్ తప్పనిసరి

కొత్తపల్లి: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ యాప్ తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శనివారం మండలంలోని దుద్యాల, ఎర్రమఠం, ముసలిమడుగు, గోకవరం గ్రామాల సచివాలయాలను సందర్శించి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ గురించి సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ వలంటీర్‌కు కేటాయించిన కుటుంబాల్లో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి ఆండ్రాయిడ్ ఫోన్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసి అందులో వారి ఆధార్ కార్డుతో లాగిన్ చేయించాలని ఆదేశించారు. ఈ యాప్ మొబైల్‌లో ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ముసలిమడుగు సర్పంచ్ జమిలాబీ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



ముసలిమడుగు సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ మేరి

ఘనంగా వాల్మీకి జయంతి



ఆత్మకూరులో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా



నందికొట్కూరులో వాల్మీకి చిత్రపటానికి పూజలు చేసిన దృశ్యం

ఆత్మకూరు: మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతగానో సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అర్బన్‌కాలనీలో వాల్మీకి సంఘం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహర్షి రామాయణం రచించి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కోఆప్షన్‌సభ్యులు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్, కౌన్సిలర్‌లు బోయ లక్ష్మమ్మ,బోయ పార్వతి, బోయ హరిప్రసాద్, బోయ రాముడు, జనార్ధనరావు, నాగరాజు, విజయచౌదరి, సుల్తాన్, బాలస్వామి యాదవ్, వెంకటస్వామి, పువ్వాడ భాస్కర్, షాకిర్, కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీశైలం, బెంగళూరు బస్సు ప్రారంభం..

శ్రీశైలం, బెంగళూరు నూతన హయర్ బస్సులను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డిపో నుంచి శ్రీశైలం, బెంగళూరుకు నాన్‌ఏసీ స్లీపర్ కోచ్ బస్సు ఏర్పాటు చేశారని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసరావు, డీఎం మహేంద్రుడు పాల్గొన్నారు.

పరామర్శ..

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు నవాబ్ తండ్రి అబ్దుల్ రజాక్ ఇటీవల అస్వస్థతకు గురికావడంతో శనివారం ఎమ్మెల్యే శిల్పా ఆయన స్వగృహానికి వెళ్లి అబ్దుల్‌రజాక్‌ను పరామర్శించారు.

నందికొట్కూరు: వాల్మీకి జయంతి సందర్భంగా శనివారం వాల్మీకి నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో వాల్మీకి సంఘం నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్ పి.కిషోర్, తహసీల్దార్ రాజశేఖర్ బాబు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు లాలూప్రసాద్, ఎస్సీసెల్ అధ్యక్షుడు బొల్లెద్దుల రామకృష్ణ, లాయర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ బాబు, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు, బొట్ల స్వాములు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలోని గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతిని ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో వాల్మీకి సేవాసంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగించారు. గోకవరం, శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం,పాతమాడుగుల, కపిలేశ్వరం, ఎదురుపాడు గ్రామాల్లో వాల్మీకి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు వెంకటరాముడు, లాయర్ గౌరీశ్వర నాయుడు, రమణ,రామకృష్ణ, నరసింహ, లింగ స్వామి, ఆనంద్, నాయుడు, చిన్న ఆనంద్, చిన్న నరసింహ, అంజి పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి.రవీంద్రారెడ్డి,అధికారులు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏపీఓ కె.సురేష్‌కుమార్, డీఈ లత, అధికారులు ధనుంజయ, బీవీ శేషగిరిరావు, పవన్, కెజి నాయక్ పాల్గొన్నారు.

పగిడ్యాల: రామాయణ గ్రంథాన్ని పామురులకు సైతం అర్థమయ్యేలా రచించిన వాల్మీకి మహర్షి జీవితం యువతకు ఆదర్శప్రాయమని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని శనివారం జెడ్పీటీసీ స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తంగడంచ, పారుమంచాల, మండ్లెం, తరిగోపుల, 80 బన్నూరు, తూడిచెర్ల తదితర గ్రామాల్లోని వాల్మీకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. వాల్మీకి సంఘం నాయకులు నల్లబోతుల రాముడు, విజయ్‌కుమార్, మల్లికార్జుననాయుడు, శ్రీనివాసులు, మద్దిలేటి, హరి, తిమ్మన్న, గోవర్ధన్, తలారి ఆంజనేయులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండలకేంద్రంతోపాటు పీరుసాహెబపేట, కడుమూరు, రోళ్లపాడు తదితర గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పీరుసాహెబ్ పేటలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగించారు.



శ్రీశైలం–బెంగళూరు బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ఆర్టీసీ అధికారులు



కపిలేశ్వరంలో వాల్మీకి చిత్రపటానికి పూజలు చేసిన వాల్మీకులు



ఐటీడీఏ సమావేశ మందిరంలో..



పగిడ్యాలలో పూజలు చేస్తున్న దృశ్యం



పీరుసాహెబ్ పేటలో వాల్మీకి చిత్ర పటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న వాల్మీకులు



తంగడంచలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూజలు చేస్తున్న వాల్మీకులు

సమస్యలు పరిష్కరించాలి

నందికొట్కూరు రూరల్ : ప్రజల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరరావు కోరారు. శనివారం మండలంలోని మల్యాల, అల్లూరు, వడ్డెమా ను, తదితర గ్రామాల్లో సీపీఎం నాయకులు జీపు జాతా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ నెల 30న నిర్వహించే ప్రజారక్షణభేరి బస్సు యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. నాయకులు ఫక్కీర్‌సాహెబ్,భాస్కరరెడ్డి,రాజు పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం అందజేత

వెలుగోడు : జమ్మినగర్ తండాకు చెందిన బాలు నాయక్ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలవాలని సర్పంచ్ వేల్పుల జయపాల్, నాయకులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్పంచ్, పార్టీ నాయకులు శనివారం తండాకు వెళ్లి బాలు నాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. వైయస్సార్ బీమా ద్వారా తక్షణ సాయం కింద రూ.10 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నిలిపివేత



పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నిలిచిన నీటి సరఫరా

జూపాడుబంగ్లా: శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం తగ్గటంతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల నిలిపివేసినట్లు ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల సమయంలో శ్రీశైలం డ్యాంలో 845.10 అడుగుల నీటిమట్టం ఉండగా పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద 844.10 అడుగుల నీటిమట్టం నమోదైందన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ అప్‌టీమ్ కంటే తక్కువగా నీటిమట్టం ఉన్నందున నుంచి నీటి విడుదల నిలిచిపోయిందని చెప్పారు.

అత్యల్ప రోజులు నీటి వినియోగం..

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప రోజులు నీటిని వినియోగించుకున్నాం. ఈ ఏడాది ఆగస్టు 11న శ్రీశైలం డ్యాంలో 865.00 అడుగుల నీటిమట్టం ఉండగా పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నీటిని విడుదల చేశారు. అనంతరం వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో పాటు తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం డ్యాం నీటిని ఎడాపెడా వినియోగించటంతో డ్యాంలో రోజు రోజుకు నీటిమట్టం వేగంగా పడిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం రెండు మాసాల 17 రోజులు మాత్రమే నీటిని వినియోగించుకోవటం జరిగింది.

23.2596 టీఎంసీల నీటి వినియోగం..

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నీటిని విడుదల చేసినప్పటి నుంచి శనివారం వరకు కేవలం 23.2596 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. బానకచర్ల నీటి నియంత్రణ వ్యవస్థ నుంచి జీఎన్ఎస్ఎస్ (ఎస్సార్బీసీ) కాల్వకు 9.7039 టీఎంసీలు, తెలుగుగంగ కాల్వకు 10.5235 టీఎంసీలు, కేసీ ఎస్కేప్ కాల్వకు 3.0322 టీఎంసీల నీటిని సరఫరా చేసినట్లు అధికారులు తెలిపారు.

రబీ పంటలకు సాగునీరు కష్టమే..

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి సాగునీటి సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో రబీ పంటలకు సాగునీరు సరఫరా చేయటం కష్టసాధ్యమేనని అధికారులు పేర్కొంటున్నారు. జీఎన్ఎస్ఎస్(ఎస్సార్బీసీ), కేసీ ఎస్కేప్, తెలుగుగంగ కాల్వల కింద రబీ పంటలకు సాగునీరు సరఫరా చేయలేకపోవచ్చని చెప్పారు.